THE PORTAL FOR NRI COMMUNITY IN USA
తెలుగు టైమ్స్
WWW.TELUGUTIMES.NET

# రాజా కృష్ణమూర్తికి డాలస్ లో ఘన సన్మానం



రాజా కృష్ణమూర్తి యూ ఎస్ కాంగ్రెస్ కు పోటీ చేయడానికి తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించగానే డాలస్ లో ఉన్న ప్రవాస భారతీయ మిత్రులు పాల్ పాండియన్, డాక్టర్ ప్రసాద్ తోటకూర, ఎంవీల్ ప్రసాద్, సి. సి. థియోఫిన్, శ్రీధర్ తుమ్మల  ఒక ఆహ్వాన సంఘముగా ఏర్పడి భారీ విరాళాలు సేకరించి రాజా కాంగ్రెస్ కు ఎన్నిక కావడానికి ఎంతో కృషి చేశారు.

రాజాయూఎస్ కాంగ్రెస్ కు ఎన్నిక అయినా తర్వాత తొలిసారిగా డాలస్ కు వీరు ఆహ్వానించి విజయోత్సవ సభ ఏప్రిల్ **29, 2017**
టచ్ నైన్  రెస్టారంట్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమ
నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర రాజా కృష్ణమూర్తిని సభకు
పరిచయం చేస్తూ ఆయన చాలా భాద్యత గల సభ్యుడని,
అవసరమైన అన్ని సందర్భాల్లోనూ కాంగ్రెస్ లో
తన గళాన్ని వినిపిస్తూ ప్రజల సమస్యలను  ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో  ముందంజ లో  ఉంటారని తెలిపారు.
ఇప్పటివరకు
మొత్తం జరిగిన **236** రోల్ కాల్స్ లో **235**కి హాజరవడం ద్వారా రాజా తన భాద్యతను చిత్తశుద్ధి తో నెరవేరుస్తున్నారు అని చెప్పడానికి ఒక ఉదాహరణ గా పేర్కొనవచ్చు అన్నారు.

రాజా తన ఎన్నికల ప్రచారంలో పేర్కొన్న విధంగా   **--**

1. ఉద్యోగాలను సృష్టించడం ద్వారా  మన ఆర్థికవ్యవస్థను వృద్ధి చేయడం
2. వర్కింగ్ ఫ్యామిలీస్ కోసం అండగా నిలబడడం
3. మహిళలకు సహాయపడటం
4. ఒబామా  “ఎఫోర్డ్బెల్కేర్ యాక్ట్” ను సమర్థించడం

5. సీనియర్స్ కు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టడం
6. దేశభద్రతను కాపాడటం
7. యుద్ధాల్లో పోరాడిన సైనికులను గౌరవించడం

లాంటి అంశాలను  కేంద్రీకరిస్తూ ఆశించిన ఫలితాల కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారని అన్నారు.

రాజా కృష్ణమూర్తి ప్రస్తుతం  యూఎస్ కాంగ్రెస్ సభ్యుడిగా,

1. విద్య మరియు ఉద్యోగుల కమిటీ
2. పర్యవేక్షణ మరియు ప్రభుత్వ సంస్కరణల కమిటీ

లాంటి ముఖ్య కమిటీల్లో కీలక సభ్యుడిగా పని చేస్తున్నారని అన్నారు.

అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ఒబామా  "ఎఫోర్డెబుల్ కేర్ యాక్ట్" ను తొలగించాలని ప్రయత్నాలు చేసినప్పుడు, దాన్ని వ్యతిరేకిస్తూ రాజా ధృడంగా నిలబడ్డారని, ఇటీవల అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఏడు ముస్లిం దేశాల వ్యక్తులను అమెరికా దేశంలోకి ప్రవేశాన్ని నిషేదించినప్పుడు దాన్ని రాజా తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారు.

ఇదే సందర్భంలో చికాగో ఓహేరే అంతర్జాతీయ విమానాశ్రయంలో కొంతమంది ముస్లిం దేశస్తులను ఇమ్మిగ్రేషన్ అధికారులు ప్రవేశాన్ని అడ్డుకున్నారనే విషయాన్ని తెలుసుకుని, హుటాహుటిన విమానాశ్రయానికి చేరుకొని అక్కడ అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం  చేసి, ప్రదర్శన  చేస్తున్న  ప్రజలకు మద్దతు తెలుపడం ద్వారా రాజా ప్రజల మనిషిగా నిరూపించుకున్నారని అన్నారు.

భారత సంతతికి చెందిన రాజా కృష్ణమూర్తి కాంగ్రెస్ కు ఎన్నిక కావడానికి సహకరించిన డాలస్ మిత్రులందరికీ తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాజా ముమ్ముందు అమెరికా రాజకీయాల్లో ఒక తిరుగులేని రాజకీయ శక్తీగాఎదుగుతారని డాక్టర్ తోటకూర ఆకాంక్షించారు.

రాజా కృష్ణమూర్తి తన ప్రసంగంలో భారతీయ అమెరికన్లకు చాలా ఓ ర్పు గల వారని, వాళ్ళు అవసరమైనప్పుడు తమ హక్కులను కాపా డుకోవటం కోసం తమ  గళాన్ని ఐకమత్యంతో వినిపించాలని చెప్పా రు లేకుంటే అమెరికా జన జీవనస్రవంతిలో వెనుక బడిపోతారని ఆందోళన వ్యక్తం చేశారు.

సభకు హాజరైన సభ్యులు ప్రస్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్న లకు జవాబు ఇస్తూ మనమందరం కొంత సమయం కేటాయించి అ మెరికా పార్లమెంట్ ను సందర్శించాలని, అక్కడికార్యకలాపాలను తెలుసుకొని,మరియు కాంగ్రెస్ ఎలా పని చేస్తుందో తెలుసుకోవడం ఎంతో అవసరం అని తెలిపారు. ప్రవాస భారతీయులు అన్ని రంగా ల్లోనూ అగ్రపథం లో ఉన్నపటికీ రాజకీయ రంగంలో ఇంకా ఎంతో పురోగతి సాధించాలని ముఖ్యంగా ఆసక్తిగల యువతరం రాజకీయా ల్లోకి రావాలని రాజా  కోరారు.  రాజా  చివరిగా డాలస్ లోని  ప్రజలు తన విజయానికిఎంతో కృషి చేసారని, ఒక ముఖ్య పాత్ర పోషించార ని, అందుకు తన మద్దతుదారులందరికి ప్రత్యేక  కృతజ్ఞతలు తెలి పారు.

డాలస్ ఆహ్వాన సంఘం, మద్దతుదారులు  రాజా కృష్ణమూర్తిని ఘ నంగా సత్కరించారు, నిర్వాహకాలులో ఒకరైన ఎంవీఎల్ ప్రసాద్ రా జా కృష్ణమూర్తికి పూల దండ వేయగా, డాక్టర్ ప్రసాద్ తోటకూర, సి.సి . థియోఫిన్ రాజా కు శాలువా కప్పి,ఒక జ్ఞాపిక ను బహుకరించారు. రాజా కేక్ కట్ చేసి తన సంతోషాన్ని అందరితో పంచుకున్నారు. సి.సి. థియోఫిన్  తన వందన సమర్పణలో ఎంతో ఆప్యాయంగా ప్ర త్యేక శ్రద్ధ తీసుకొని డాలస్ నగరాన్ని విచ్చేసి, తన మద్దతుదారుల కు కృతజ్ఞతలు తెలియజేసిన రాజా కృష్ణమూర్తికి, ఎంతో ప్రోత్సాహం ఇస్తున్న డాలస్ మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.